

(గత సంచిక తరువాయి)

అమృతకి వాడు ప్రేమలేఖ అందిస్తుంటే నా గుండె ఘోష నాకే స్పష్టంగా వినిపించింది. అవును మరి - ఆ ప్రేమలేఖ వాడి పేరున వున్నా, రాత నా చేతిరాతే! పొరపాటున ఆమె ఆ లేఖని ప్రిన్సిపాల్‌కి ఇస్తే మొదటి ముద్దాయిని నేనే అవుతాను. ఆడపిల్లల్ని అల్లరి పెట్టడం, ప్రిన్సిపాల్ పిలిచి చివాట్లు పెట్టడం వాడికేమీ కొత్తకాదు. కాని నాకు కాలేజీ సర్కిల్‌లో 'బుద్ధిమంతుడు' అన్న పేరుంది. అందమయిన అమ్మాయిల్ని చూస్తే నాకూ మతి



చలిస్తుంది గాని, ఎక్కడ చెడ్డ పేరొస్తుందోనని నన్ను నేను నిగ్రహించుకుంటాను. ఆ రోజున మావాడివల్ల నాకున్న ఆ కాస్త మంచిపేరు పోయే ప్రమాదం ఏర్పడింది.

నా భవిష్యత్తు అంతా అమృత మీద పడేసి చూస్తుండిపోయాను.

''హాయ్ అమృతా... దిసీజ్ ఫర్ యూ...'' అంటూ చాలా కాజువల్‌గా ఓ కవర్ని ఆమె కందించాడు మనోహర్.

మెరుపులా ఎంత వేగంగా ఆమె ముందు ప్రత్యక్షమయ్యాడో, కవరు ఇచ్చిన తర్వాత అంతే వేగంతో అదృశ్యమయ్యాడు మనోహర్ - ఆ తర్వాత జరగబోయేది చూడలేక కాబోలు!

''ఇడియట్...'' అని తిట్టుకుంటూ ఆ ఉత్తరాన్ని రెండుగా చించబోయిన అమృత అనాలోచితంగా ఆగిపోయింది. చక్కని పరిమళం వెదజల్లుతున్న ఆ కవరుపై 'అమృత' అన్న అక్షరాలు అమృత గుళికల్లా చూపరుల్ని మెస్మరైజ్ చేస్తున్నాయి. 'తన పేరు అంత అందంగా రాసుకోవచ్చా?' అన్న ఆలోచన

మొట్టమొదటి సారిగా ఆమెలో హోటు వేసుకుంది.

ఆ కవరుని చేతిలోని పుస్తకంలో పెట్టుకుంది. ఆ పుస్తకాన్ని గుండెకు దగ్గరగా పట్టుకుంది.

ఆమె ఆ ఉత్తరాన్ని ఏం చేయబోతోంది? ప్రిన్సిపాల్‌కి ఇవ్వదు గదా - అన్న భయం నన్ను కుమ్మరి పురుగులా తొలిచేస్తోంది. 'ఆ ఉత్తరాన్ని చించివా బాగుణ్ను' అనుకున్నాను. అయితే మనోహర్‌కి ఆ భయమేమీ లేదు. ఆ సాయంత్రమే మరో ఉత్తరం రాయమంటూ ప్రత్యక్షమయ్యాడు.

"వుండరా, ఇప్పటికే ఒక ఉత్తరం ఆ అమ్మాయి చేతికి చిక్కింది. ఇహ రెండవది కూడానా...?"



"ఒక ఉత్తరం రాసినా రెండు ఉత్తరాలు రాసినా డిసిప్లినరీ యాక్షన్ అన్నది ఒక్కటే! అయినా నీకిది ఫస్ట్‌స్ట్రైక్ గదా - వార్నింగ్ ఇచ్చి వదిలేస్తారు. ఆ వార్నింగ్ ఇచ్చే లోపునే మరో ఉత్తరం రాయి. వార్నింగ్ ఇచ్చిన తర్వాత ఉత్తరం రాసే అవకాశం వుండదు."

వాడి లాజిక్ కాదనలేకపోయాను. సలహా ఇచ్చిన పాపానికి మరో ప్రేమలేఖ రాసిపెట్టాను. సర్వసాధారణంగా ప్రేయురాలికి ప్రేమ సందేశం పంపిన ప్రియుడు ఆ రాత్రి ఎప్పుడు తెల్లవారుతుందా, ఆమె సమాధానాన్ని ఎప్పుడు చూద్దామా అని నిరీక్షణతో గడపడం జరుగుతుంది. కాని నా విషయంలో ఇది భిన్నంగా జరిగింది. ఆమె ఆ ఉత్తరాన్ని ప్రిన్సిపాల్‌కి ఇస్తుందా - ఇంట్లోని వారికి చూపించి అల్లరి చేస్తుందా? అన్న భయంతోనే నా తెలివి తెల్లారిపోయింది.

మనోహర్‌గాడు మాత్రం పూలరంగడిలా ముస్తాబయి బస్ స్టాపు దగ్గర హాజరు! నా సంగతి ఏం చెప్పను! అయితే ఇద్దరమూ ఎదురుచూసేది అమృత కోసమే.

అమృత వస్తోంది.

ఆమె వెనుక ఆమె పెద్దవారెవరూ లేరు.

అంటే ఆమె ఇంట్లోవారికి ఆ ప్రేమలేఖని చూపించలేదన్నమాట. ఇహ మిగిలింది ప్రిన్సిపాల్!

నా ఆలోచనల్లోంచి నడిచివచ్చిన అమృతని చూసి ఉలిక్కిపడ్డాను. నా ఉలికిపాటుకి కారణం - ఆమె చేతిలోని పుస్తకాలు. ఆ పుస్తకాల మీద ఆమె పేరు! ఆమెకు రాసిన ప్రేమలేఖలో నేను 'అమృత' అని రాసిన ప్రతి పదాన్ని బ్లేడుతో కోసి తన పుస్తకం మీద అంటించుకుంది.

ఆమె పుస్తకాల మీద నేమ్ స్లిప్స్ చూడగానే అప్పటి వరకు నన్ను ఆవరించిన భయం పీడలు తొలగిపోయాయి. ఆమెను నేను ప్రేమించలేదు. కాని మనోహర్ పేరున ఆమెకు నేను ప్రేమలేఖ రాశాను. జీవితంలో ఓ ఆడపిల్లకు నేను రాసిన తొలి ప్రేమలేఖ. నా తొలి ప్రయత్నం వికటించ లేదు. అదే నా ఆనందానికి కారణం. గండం గడిచినందుకు చాలా సంతోషించాను.

## అమృత

నా స్నేహితురాలు సరోజతో కలిసి నేను క్లాసు రూములోకి వెళ్తుంటే హఠాత్తుగా ఎదురు పడ్డ మనోహర్‌తో అన్నాది "నీ కసలు ముందు చూపనేది లేదా?" అని!

"నాకు ముందుచూపు లేదు, నిజమే. కాని మీకు ముందు చూపు, వెనుక చూపు కూడా లేదుగా..." అన్నాడు మనోహర్, సరోజ కళ్ల ద్దాలను దృష్టిలో పెట్టుకుని!

కోపగించుకోవలసింది పోయి ఆ సమత్కారానికి అప్రయత్నంగా నవ్వేశాను. నేను అలా నవ్వానని సరోజ నన్ను దులిపేసింది. పర్యవసానంగా క్లాసులో నన్ను ఏడిపించాడని ప్రిన్సిపాల్ గారికి రిపోర్టు చేశాను; మనోహర్ సస్పెండ్ అయ్యాడు.

అలాటి మనోహర్ మరుసటి రోజునే ఓ ప్రేమ లేఖ తీసుకొచ్చి నా చేతిలో పెట్టాడు. ఏ మాట కామాటే చెప్పుకోవాలి, మనోహర్ అందంగా, ఆకర్షణీయంగా వుంటాడు. ముంజేతికి, మెడలోకి బంగారు గొలుసులు మామూలే. అంతకు మించి మోటారు సైకిల్ మీద కాలేజీకి వచ్చేవాడు. సిగరెట్స్ తాగడంలో మేన్లినెస్ ప్రదర్శించేవాడు. అలాటి మనోహర్ పబ్లిగ్గా బస్ స్టాపు దగ్గర ప్రేమలేఖ చేతికి ఇచ్చేసరికి కోపం వచ్చింది. చించి పోగులు పెడదామనుకున్నాను. కాని కవరుపై 'అమృత' అన్న అక్షరాలు అంత అందంగా కనిపించే సరికి నన్ను నేను నిగ్రహించుకోలేకపోయాను. ఆ కవరు చించకుండా పుస్తకాలలో దాచుకున్నాను. నాకు తెలుసు - మరుసటి రోజున ఆ కవరుని ప్రిన్సిపాల్ గారికి ఇస్తానని అందరూ అను కుంటారని! అందంగా కనిపించే మనోహర్ నా పేరుని ఎంత అందంగా రాశాడంటే, ఆ ఉత్తరం లోని 'అమృత' అన్న ప్రతి పదాన్ని కత్తిరించి నేమ్ స్లిప్స్‌గా వాడుకున్నాను.

[illegible] : టి.వి.ప్రసాద్

మరునాటి రోజున మనోహర్ మరో కవరు ఇచ్చాడు. ఈ పర్యాయం కవరు అందుకుంటూ "థాంక్స్" అన్నది అమృత.

ఆ రెండవ లేఖ అందుకోగానే అమృత చేసిన మొదటిపని- ఆ లేఖలో 'అమృత' అన్న పదం ఎన్నిసార్లు వుందోనని లెక్క పెట్టింది. ఆ పని పూర్తయిన తర్వాత ఏం చేయాలో తోచక ఆ లేఖలో అతడు తన ప్రేమ పైత్యాన్ని ఎంతగా వెళ్ళగక్కాడోనని చదవడం ప్రారంభించింది.

అమృతా!

శరత్ 'దేవదాసు' సినిమా చూసినప్పుడు 'ఛా-ఒక ఆడదానికోసం మగవాడు తాగుబోతుగా తయారవ్వడం ఏమిటి?' అనుకున్నాను. అసలు ఒక ఆడదానికోసం ఒక మగవాడు ఇంత వెర్రివాడిలా తిరుగుతాడా? అన్న అనుమానం కూడా కలిగింది. నిన్ను చూసిన తర్వాత 'ప్రేమ' అంటే ఏమిటో అర్థమయింది. తాను ఇష్టపడ్డ స్త్రీ కోసం పురుషుడు ఏదైనా ఎందుకు చేస్తాడో అనుభవంలోకి వచ్చింది. నిజం- అమృతా! దాదాపుగా రెండేళ్ల నుంచి నిన్ను చూస్తున్నాను. కాని కళ్లుండీ గుర్తించలేకపోయాను. నిన్ను క్లాసు రూములో, కారిడార్‌లో, బస్టాపులో టీజ్ చేసేవాణ్ణి. కాని నీ పట్ల ప్రత్యేకమైన అభిప్రాయం అంటూ ఏదీ లేదు. నా దినచర్యలో ఒక భాగం- అమ్మాయిల్ని ఏడ్పించడం. ఈ రోజున నా దినచర్య పూర్తిగా మారిపోయింది. చీకటిపడితే చాలు భయమేస్తోంది- ఎప్పుడు తెల్లవారుతుందా, నా అమృతని ఎప్పుడు చూస్తానా అని క్షణాలు, నిమిషాలు, గంటలు లెక్క పెట్టుకోవడమవుతోంది.

## మరో ముగింపు

చిత్రకారుడు టి.వి.ప్రసాద్ రాసిన కథ ఇది. ఈ కథను యర్రంశెట్టి శాయి మరికొంచెం పొడిగించి అనూహ్యమైన ముగింపును ఇచ్చారు. యర్రంశెట్టి శాయి చెప్పిన ముగింపు వచ్చే సంచికలో...

చెప్పడం మర్చాను- నిన్న నీవు ధరించిన పింక్ శారీకి చాలా అందం వచ్చింది. అదే డ్రెస్ మీ స్నేహితురాలు ముందు వెనక చూపులేని సరోజ కూడా వేసుకుంది. అప్పుడు అర్థమయింది- నీ ఒంటి మీదున్న చీరకు ఎంత అందం వచ్చిందీ! చీర సంగతే ఎందుకు-ముఖాన పెట్టుకున్న బొట్టు బిళ్ళ కూడా ఎంత అందంగా వుందని!!

అన్నట్టు నీవు గమనించావో లేదో-నీకు కోపం వస్తే పై పెదవి అదురుతుంది. అందులోనూ ఓ కొన్ని రొమాన్స్ కనిపిస్తుంది. పెదవుల్ని లేత తమలపాకులతో ఎందుకు పోలుస్తారో నీ పెదవుల్ని చూసిన తర్వాత అర్థమయింది. ఇప్పుడు నేను తాంబూలం అలవాటు చేసుకుంటున్నాను. రేపటి నుంచి- అదే, నీవు, నేను ఒకటైన తర్వాత-కిళ్ళీ కొట్టువాడు ఖాతా ఎత్తేశానని గొడవ పెడ్తాడేమో...

అమృతా మరొక విషయం- ఈ మధ్య నీవు రెగ్యులర్‌గా ఐబ్రోస్ ట్వీజ్ చేయడం మానేసినట్టున్నావు. అలాగే ఫేషియల్ డిస్‌కంటిన్యూ చేశావు. అద్దంలో చూసుకో... ఆ తేడా కనిపిస్తుంది-"

ఆ లేఖ చదువుతున్న అమృత అప్రయత్నంగా ఆగిపోయింది. తాను ఈ మధ్యకాలంలో బ్యూటీ పార్లర్‌కి రెగ్యులర్‌గా వెళ్ళడం మానేసింది. అంటే... మనోహర్ తనను ఎంత నిశితంగా గమనిస్తున్నాడు? తనను ఎంతగా ఆరాధిస్తున్నాడు?

ఆ భావన రాగానే చెక్కిళ్లు ఆవిర్లుగమ్మాయి. ఎదలో సన్నని కదలిక... మిగిలిన ఉత్తరాన్ని చదవకుండా వుండలేకపోయింది.


రిథమిక్‌గా స్పృశిస్తే రాతి స్తంభాలు సయితం సప్తస్వరాలని పలుకుతాయి. పొగడ్తలకి పడిపోని ఆడపిల్లలు ఎందరుంటారు? అమృత తన పడకగది గడియపెట్టి ఆ ఉత్తరాన్ని ఎన్నిసార్లు చదువుకుందో ఆమెకే తెలియాలి. అలా ఆ ఒక్క ఉత్తరానికే పరిమితం కాలేదు... ఉత్తరాల వాగులో ఎన్నెన్నో ఊసులు!

ఇప్పుడు అమృత తన అందచందాల్ని అద్దంలో చూసుకోవడంలేదు. అతడి లేఖలలో చదువుకుంటోంది. కాలేజీలో ఆవిధంగా ప్రారంభమైన ప్రేమ ఏకాంత సమావేశాలకి, సంకేత స్థలాలలో నిరీక్షణలకు నాంది పలికింది. ఆ తర్వాత పెళ్ళికి దారి తీసింది.

మొదటిరాత్రి...

అమృతను ఆర్తిగా హృదయానికి హత్తుకున్న మనోహర్ అడిగాడు "అమృతా! నేను నిన్నొకటి అడగాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నాను- సమా

## యూత్ సారీ



కావలిలోని జవహర్ భారతి కాలేజీలో బి.కామ్. వాళ్ళకి బ్యాంకింగు పరీక్ష, బి.ఎ. (ఇ.ఎ.ఎస్.) వాళ్ళకి ఆడిటింగ్ పరీక్ష జరుగుతున్నాయి. పరీక్ష ప్రారంభమైన ఒక గంట తరువాత నా పక్క విద్యార్థి నన్ను పలకరించినాడు. నేను పట్టించుకోలేదు. కొద్దిసేపు అయిన తరువాత మరల పలకరించినాడు. ఏమిటి అంటే అటు చూడమని సైగచేసి చూపించినాడు. మా బెంచి ఎదురుగా వున్న బెంచిలో పరీక్ష రాస్తున్న ఒక అమ్మాయి ఓణీ స్థాన భ్రంశం చెంది వున్నది. నేను ఒక క్షణం చూసి, మళ్ళీ అతని వంక చూశాను. కళ్ళప్పగించి అటే చూస్తున్నాడు. ఆ అమ్మాయేమో పరీక్ష రాస్తున్న హడావిడిలో ఓణీ స్థాన భ్రంశం చెందినది చూసుకోలేదు. వీడు కన్ను ఆర్పడం కూడా లేదు. నేను సమయం చాలదన్న భయంతో హడావిడిగా పరీక్ష రాస్తున్నాను. మధ్యలో ఒకసారి గమనించగా అప్పటికీ పరీక్ష రాయకుండా ఎదురు బెంచి వైపే చూస్తున్నాడు. అలా చూస్తుండగానే రెండున్నర గంటలు గడిచిపోయాయి. ఆ తరువాత ఆ అమ్మాయి ఓణీని సరిచేసుకొన్నది. ఇతను మాత్రం అదే మైకంలో మిగతా ముప్పై నిమిషాలు గడిపినాడు. ఈ విధంగా ఉత్త పేపరు ఇచ్చి వెలుపలకు వచ్చినాడు. నేను వెలుపలకు వచ్చిన తరువాత ఆ విద్యార్థిని అడుగగా ఆ సంఘటన ప్రారంభంలో చూసిన తరువాత పరీక్ష రాసేందుకు ప్రయత్నించినను కలం కదలలేదని చెప్పినాడు. ఇప్పటికీ నేను, మా మిత్రులు అతను కనపడినప్పుడు నవ్వుకుంటూ వుంటాము.

— ఎన్.వి.కె.మురళీ మోహన్,
కావలి

## చేదుగా వున్నారా?

నేను మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ చదివే రోజులలో జరిగిందీ సంఘటన. నేనూ, మా నాన్నగారు సమండి పక్క ఊర్లో మా మామయ్య గారింటికి వెళ్ళాము. మా నాన్నగారు, మా మామయ్య, మా అత్తయ్య అనర్గళంగా మాట్లాడేసుకుంటున్నారు. నేను ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడను. కనుక మాట్లాడకుండా సోఫాలో కూర్చుండి పోయాను.

కొంతసేపటికి మా మామయ్యగారి అమ్మాయి (మొదటి సంవత్సరం ఇంటర్ చదువుతున్నది) అప్పుడే కాలేజి నుంచి వచ్చింది. ఆమె చాలా చిలిపిగా మాట్లాడుతుందని విన్నాను. ఆమెను చూసిన వెంటనే మా నాన్నగారు "ఏం

ధానం చెబుతావా?"

"నాలో నీవు చూడని రహస్యాలింకా వున్నాయా మనోహర్?" ఆ ప్రశ్నకు సరైన సమాధానం లభించక తడబడ్డ మనోహర్ ముక్తాయింపుగా మాటల్ని పెగుల్చుకున్నాడు.

"అమృతా! నాలో ఏం చూసి నన్ను ప్రేమించావ్?"

"ఇదా మనూ, నీకు మేము పెట్టిన నిక్ నేమ్ ఏమిటో తెలుసా? సిల్లీ బోయ్- ఇప్పుడు, అదే ఫస్ట్‌నైట్ ఎవరైనా ఇలాంటి ప్రశ్నలతో వేస్ట్ చేస్తారా? అయినా అడిగావు కనక చెబుతాను..."

"......"ఊపిరి పీల్చడమే మర్చిపోయి చూస్తుండిపోయాడు.

"నిజం చెప్పమంటావా- కాలేజీలో చేరిన తర్వాత నాకు అందిన వెయ్యిన్నొక్క ప్రేమ లేఖల్లో నీ దొకటి. కాని నీ చేతి వ్రాత-ప్రత్యేకించి 'అమృత' అన్న నా పేరు రాసిన తీరు నన్ను మంత్రముగ్ధురాల్ని చేసింది. నీ చేతి వ్రాత చూసి ఆకర్షితురాలైన నేను వాస్తవానికి నీ మొదటి లేఖని చదవలేదు. రెండవ లేఖతోనే చదవడం ప్రారంభించాను. నన్ను ఆకర్షించిన మరో విషయం- నీ భావుకత, పరిశీలన. నేను రోజూ అద్దంలో నా ముఖాన్ని చూసుకుంటాను. కాని నీ ఉత్తరం చదివిన తర్వాత నాలో నాకు కొత్త అందాలు కనిపించాయి. అంటే నీ కళ్ళ ద్వారా నా అందాల్ని నేనుచూస్తున్నాను..." అంటూ ఏదో ఏదేదో చెప్పుకుపోతోంది. కాని మనోహర్‌కి ఆమె మాటలేవీ వినిపించడంలేదు.

●



# గాథావళి

సాహితీ సమితి ప్రముఖులలో 'బారిష్టర్ పార్వతీశం' వ్రాసిన మొక్కపాటి నరసింహ శాస్త్రిగారు ఒకరు. రచనా చమత్కారం సరే. ఉపన్యాసం కంటే ఆయన సంభాషణా చతురత బాగుండేది. వేటపాలెంలో సాహితీ సమితి స్వర్ణోత్సవాలు జరిగాయి మూడు రోజుల పాటు. మొత్తం జరిగిన ఆరు సభలలోనూ ఓ సభలో ఆయన పాల్గొన్నారు. ఇంకో సభలో, అనుకొన్న ఉపన్యాసకులు రాలేదు కనుక మళ్ళీ తమరే మాట్లాడమన్నారు సభాపతి శివశంకరస్వామి.

కాని మొక్కపాటి వారు ఒప్పుకోలేదు.

పోనీ మాట్లాడకూడదా అన్నారు నలుగురూ.

"ఉపన్యాసం చెప్పడం అంటే భోజనం వడ్డించడం లాంటిది. నా ఉపన్యాసం ఏమిటో తెలుసా, తుని రైల్వే స్టేషన్‌లో భోజనం. అది ఒకమారు తింటేనే బాగుంటుంది" అన్నారు.

"ఏం? బాగున్న భోజనం మళ్ళీ తినొద్దా?" అన్నారు ఆ రోజున ఎందుకో సిగరెట్టు మానేసి బీడీ కాలుస్తూన్న జరుక్ శాస్త్రి.

"ఏం తినొద్దు? అదే, వంకాయ కూర! అదే దోసకాయ పచ్చడి! అదే అనపకాయ పులుసు! మళ్ళీ మళ్ళీ అదే తినమంటే ఎలా? తుని స్టేషన్‌లో రోజూ అదే వండుతారు. తినే పేసంజర్లు మారుతారు కనుక సజావుగా సాగిపోతోంది. మన పనీ అంతే. అదే సబ్జెక్టు,అదే ఎత్తుగడ, అదే ముగింపు, అవే జోకులు! వినే సదస్యులు మారతారు కనుక ఉపన్యాసకునిగా చలామణీ అయిపోతున్నాం మనం. అదే ఊళ్ళో అదే మనుష్యులకి మళ్ళీ అదే ఉపన్యాసం వినిపించమంటారా? చాల్లెండి, కర్ర పుచ్చుకుంటారు" అన్నారు మొక్కపాటి వారు. "ఒకే ఒక ఉపన్యాసాన్ని తయారుచేసుకుని దాన్నే చెప్పిన చోట చెప్పినట్టు చెప్పకుండా చెప్పడంలోనే వుంది ఉపన్యాసకుని విజయంలోని రహస్యం" అని ఆయన అనేసరికి అక్కడ ఉపన్యాసకుల్లోనే కొందరు ఇబ్బందిగా ఫీలయ్యారు. మరి ఆ మాట ఎవరెవరికి ఎలా ఎలా తగిలిందో ఏమో!

—పోలాప్రగడ సత్యనారాయణమూర్తి

అమ్మాయ్ బాగున్నావా?" అన్నారు. ఆమెకు ఎందుకు అనాలనిపించిందో కానీ "చేదుగావున్నాను" అంది. మా నాన్నగారు ఇంకా ఆశ్చర్యం నుండి తేరుకోలేదు. నా బుర్రలో ఓ ఆలోచన మెరిసింది. "ఎవరు రుచి·చూసి చెప్పారు అవి?" మా నాన్నగారు ప్రక్కనే వున్నారని తెల్సి అనకుండా వుండలేకపోయాను. మా నాన్నగారు వెంటనే నన్ను నానా చివాట్లు పెట్టారు. మా అత్తయ్య మాత్రం "అయ్యబాబోయ్ అల్లుడు తెలివైన వాడే" అంటూ నవ్వేసింది. అందరం శృతి కలిపాము. పాపం ఆ అమ్మాయి మాత్రం తలవంచుకుని తన గదిలోకి వెళ్ళిపోయింది.

— షేక్ సిరాజుద్దీన్,
వీరవాసరం

# అడవి దోసిళ్లు



పిడికిలి బిగించి
మళ్ళీ విప్పుకున్న అరచేతిలా,
శ్రమలోని ఆర్ద్రత
ఆడే మోదుగాకుల గాలిలా
తళుక్కున మెరిసిన మోదుగుపూల వసంతం.
నిలువెల్లా మొంచెత్తిన చిలుక ముక్కుపూలు
పొలాల పక్కనే ఆడిన రంగ హోళీ,
జన్మనిచ్చిన ఆ మారుమూల వీరవల్లి గ్రామంలో
నిరాటంకమైన స్వేచ్ఛలో జీవితమే వసంతమైనపుడు,
అమ్మ చివాట్లు ఒక లెక్కలోని కావు
తిండీ తిప్పలు ధ్యాసే లేదు
మోదుగు చెట్ల నీడలే శరణ్యం!
పశుల కాపరి నర్సయ్య
రుచి చూపించిన మోదుగాకు చుట్టపొగ
కులం గిలం ఏదీ అడ్డురాని ఆ స్నేహంలో
పంచుకుతిన్న జొన్నన్నం గట్కా అంబలి,
అపుడేమో ఎటు చూసినా
రక్తానికి సార్థకత నేర్పిన ఎరుపు పూలు
అడవికి నీతి చూపిన రైతన్నలు
న్యాయం కోసం లేచిన గుతపలు,

ఇపుడేమో తరిగి పోతున్న శ్రమ ఫలితం
పట్నాలలోంచి మహానగరాల చక్రాలలోకి
వలసపోతున్న రెక్కల నరుగు
అడ్డగోలుగా మొలిచి పెరుగుతూనే వున్న
కపటం కంపలోంచి
కార్పణ్యాల కంచెల మధ్య
ఇప్పటికీ జీవితాన్ని ఆహ్వానిస్తున్న మోదుగు చెట్లు
గతానికి వర్తమానానికి నడుమ
అనుబంధపు విస్తరాకులు
నోటి దగ్గర కల్లుదొప్పలా
దాహం పడుతున్న అడవి దోసిళ్ళు!
వీర తెలంగాణా గతంలోంచి
భుజం తట్టే దారి చూపుతున్న ఉత్తేజం,
జీవిత యథార్థానికి - ఆదర్శానికి మధ్య
అంతు తేల్చమని చెబుతున్న వర్తమానం!!

—నిఖిలేశ్వర్